# 4వ పుష్పము

4. ఓం శ్రీ సాయి వరదాయై నమః

1) నామ పారాయణ ప్రియుడు :

"అభిమతాన్ వరాన్ దదాతీతి" (శ్రీ శంకరులు) క్ష్మభక్తులు కోరే వరములను ఒసంగువాడు. "వరం దక్షిణాం దదాతి యజమాన రూపేణేతి వా వరదః" ఇతిశ్రుతే క్ష్మయజమాన స్వరూపమున, యజ్ఞాదులందు ఋత్విగాదు లకు యజ్ఞ దక్షిణనొసంగువాడు. వరదుడు - స్వామి యజ్ఞయాగాదులు, దసరాలలో చేయడం అందరికీ తెలిసిన విషయమే. స్వామి భక్తజన వరప్రదాత - మానవత్వములో ఉండే మృత్యువు నుండి దైవత్వములో యుండే ముక్తిని ప్రసాదిస్తారు.

2) కవీశ్వరుడు

స్వామి దివ్యవాణి ఎప్పడూ ప్రేమను గూర్చియే చెప్పతూవుంటుంది. నీలోని ఆత్మ ప్రతివారిలోను, ప్రతి పదార్థమునందు వున్నది. అందుచేతనే చేతనయినంత వరకు ఇతరులకు నిస్వార్థ సేవ చేయమంటారు స్వామి. ఇతరులకు చేసే సేవ మనకు మనము చేసుకున్నట్లే. భగవంతుడు ప్రేమ స్వరూపుడు. స్వామి అట్టి ప్రేమ స్వరూపుని గురించి యిట్లా అన్నారు.

ప॥ ప్రేమమయుండు శ్రీధరుండు ప్రేమయే అతని దివ్య రూపము
ప్రేమయే సర్వభూతముల ప్రీతిగ తారకమంత్రము,
తత్ప్రేమ రవంతయైన, వివరింపగలేని జగంబునందున
త్కామిత సత్వదార్థము ఎటు కాంచకపోవుదురయ్య మానవా ॥

తా॥ భగవంతుడు ప్రేమమయుడు. అతని దివ్య స్వరూపము ప్రేమయే. అన్ని వస్తువుల యందు ప్రేమ యున్నది. అదియే తారక మంత్రము. ఆ ప్రేమను అర్థం చేసుకొని సత్వదార్థమును వెతకి మానవుడు పట్టుకోవాలి. అప్పడే మానవుడికి మానవత్వము ఉంటుంది.

3) సకలతత్త్వ బోధకుడు

స్వామి బోధలు చాలా తమాషాగా యుంటాయి. మనము వూహించలేని అంతరార్థాలను యిస్తాయి. విష్ణు మూర్తికి సుదర్శన చక్రమనే ఆయుధమున్నది. శిక్షించేటందులకు సుదర్శన చక్రమనే ఆయుధము కావాలి. పరమేశ్వరునకు ఆయుధాలు కావాలా? జగత్కర్తకు, సర్వజ్ఞునికి, సర్వశక్తిమయునకు, ప్రేమ స్వరూపునికి ఆయు ధాలు కావాలా? స్వామియే ఆయుధాలు పెట్టి మనలను శిక్షిస్తున్నారు? అందుచే స్వామి యిట్లా బోధించారు. "సుదర్శన[1]మనే మంచి చూపుతోనే భగవంతుడు అన్ని నిర్వహిస్తాడు. గజేంద్ర మోక్షములో ఒక చక్కని సన్నివేశ మున్నది. గజము తన బలముపై ఆధారపడి మొసలితో పోరాడలేనా? అనే అహంకారముతో పోరాడనారంభిం చింది. దేహబలము కృశించేటప్పటికి తన బలముపైన నిరాశకలిగింది. అప్పుడు తన దృష్టిని భగవంతుని వైపున కు మరల్చి "ఈశ్వరా! కావవే, నీవే తప్ప యితఃప్పర మెరుంగ" అని ప్రార్థించింది. భౌతికంబైన దేహముపైన ఆధార పడినంతవరకు, దైవదృష్టి ప్రసరించలేదు. ఎప్పడైతే గజము, భౌతిక బలము నిజమైన బలముకాదని, దైవబలమే నిజమైన బలమని, దైవముపై తన దృష్టిని మరల్చిందో, అప్పడే సుదర్శనమును పంపాడు. సుదర్శనమంటే అది చక్రము కాదు. సుదర్శనమంటే భగవంతుడు మంచిచూపు చూశాడు. దీని అంతరార్థమేమిటి? మానవుడు తన భుజ బలమును, బుద్ధి బలమును, తపోబలమును ఆధారము చేసుకున్నంత వరకు సరియైన దృష్టి ఏర్పడదు.

సర్వ బలముల కంటే, దైవబలమే ప్రధానమని విశ్వసించి దైవబలముపై దృష్టిని నిల్పినపుడు దైవము కూడా తన మంచిదృష్టిని ఉంచుతాడు. బాల బాలికలకు యీ విధముగా నీతిని బోధించి పవిత్ర దృష్టిని అభివృద్ధి పరచుకు నేటట్లుగా చూడాలి".

4) సర్వజ్ఞుడు

ఇంతవరకు చరిత్రలో పశుబలము మీద ఆధారపడిన వారి కీర్తి నిలువలేదు. దైవబలము మీద ఆధారపడిన వారి జీవితాలు మనకు ఆదర్శవంతంగా నిలిచాయి. ధృవుడు, ప్రహ్లాదుడు, అంబరీషుడు, శిబిచక్రవర్తి, హరిశ్చంద్రుడు, మునీశ్వరులు, ఋషీశ్వరులు మొదలగువారు ఎందరెందరో మహానుభావులు. పాశ్చాత్యులలో కూడా అంతే. More things are wrought by Prayer – Those who came to scoff remained to Pray (Goldsmith) మన కనుల ఎదుట మహాత్మాగాంధీ చరిత్ర ఆదర్శంగా యున్నది. అహింసావాది, ముందుతరము వారు మహాత్మాగాంధీ అనే వ్యక్తి యున్నాడంటే నమ్మరేమో?

ఇంక గజేంద్రమోక్షము గురించి వ్రాసిన భాగవతములో ఏమి యున్నదో చూస్తాము. గజేంద్రుడు అనుకుంటాడు.

1 సుదర్శనుడు : "శోభనం నిర్మాణఫలం దర్శనం జ్ఞానమస్యేతి క్ష్మ మోక్షమే ఫలముగా గల జ్ఞానము గలవాడు. శుభే దర్శనే ఈక్షణే పద్మపత్రాయతే అస్యేతి క్ష్మ తామర రేకుల వెల వెడల్పయిన చక్కని కన్నులు గలవాడు. సుఖే న దృశ్యతే భక్తై రితివా సుదర్శనః క్ష్మ భక్తులచే సుఖముతో జూడబడువాడు సుదర్శనుడు (ఈ మూడు ను శ్రీ శంకర వచనములు)

(గజేంద్ర మోక్షము - భాగవతము నుండి)

ప॥ పృధుశక్తిం, గజరూప జలగ్రాహముతో బెక్కేండ్లు పోరాడి
సంసిథిరంబై తన లావు వైరి బలముం చింతించి, మిథ్యామనో
రధమింకేటికిన్ దీని దీని గెల్వగ సరిపోరంజాలరాడంచు
న వ్యధమైయిర్లును పూర్వపుణ్యఫల దివ్యజ్ఞాన సంపత్తితోన్ ॥

ప॥ ఏ రూపంబున దీని గెల్తు, నిటమీ దేవేల్పు చింతింతు, నేనె
వ్వారిజీరుదు, నెవ్వరడ్డమిక, నివ్వారి ప్రచారోత్తము
న్వారింపన్ దగువారలెవ్వరు, రఖిల వ్యాపార పారాయణుల్
లేరే మ్రొక్కెద దిక్కుమలిన మొరాలింపన్ బ్రపుణ్యాత్మకుల్.

ప॥ ఎవ్వనిచే జనించు జగము, ఎవ్వనిలోపలనుండు, లీనమై,
ఎవ్వనియందు డిందు, పరమేశ్వరుడెవ్వడు, మూలకారణం
బెవ్వడు, అనాది మధ్య లయుడెవ్వడు, సర్వము తానేయైన వా
డెవ్వడు, వానిన్ ఆత్మభౌ ఈశ్వరు నే శరణంబు వేడెదన్.

ప॥ లావొక్కింతయు లేదు ధైర్యంబు విలోలంబయ్యె ప్రాణంబుల్
ఠావుల్ దప్పె మూర్ఛవచ్చె దనువున్ డస్సెన్ శ్రమంబయ్యెడిన్
నీవె తప్ప యితఃపరంబెరుగ మన్నింపన్ దగున్ దీనునిం
రావే యీశ్వర కావవే వరద సంరక్షించు భద్రాత్మకా.

అప్పడు విష్ణుమూర్తి వైకుంఠంలో లక్ష్మీదేవితో ఆడుకుంటున్నాడు. గజేంద్రుడు "పాహి పాహి యన కుయ్యాలించి సంరంభియై" భక్తవత్సలుడు సుదర్శనం అనే తన దివ్యచూపును పంపించి మకరిని శిక్షించి భక్తుని కాపాడాడు.

5) ప్రేమ స్వరూపుడు

ప్రేమ స్వరూపుని ప్రేమ వాక్కులు వినండి. "కాలము వృథా చేయకు. ఉదయం వస్తుంది, మానవునకు ఆశ ఎరుగుతుంది. సాయంకాలము వస్తుంది, కోరికలు బంధిస్తాయి. జీవితము అంటే యిదేనా? యిదేనా నీ లక్ష్యం? ఇట్లా ఒకరోజు గడచిందంటే, ఆరోజు వృధా అయిందన్నమాట. మృత్యువునకు ఒకరోజు సమీపం అవుతుంది. ఎప్పుడైనా యీ విషయం గురించి ఆలోచించావా? ఒకరోజు వృధా అయినదని పశ్చాత్తాప పడతావా." అన్నారు స్వామి. ఇట్లే శ్రీ శంకరులు అన్నారు.

శ్లో॥ దినయామిన్యౌ సాయింప్రాత శ్శిశిరవసన్తౌ పునరా యాతః ।
కాలక్రీడతి గచ్ఛత్యాయు స్తదపి న ముఞ్చత్యాశావాయుః ॥భజ॥

తా॥ ఓయీ! రాత్రింబవళ్ళు, సంజవేకువలు, శిశిర వసంతములు నొకదాని వెంట నొకటి బండి కన్నులవలె నడచుచున్నది. కాలచక్రము కూడా పరిభ్రమించుచున్నది, ఆయువు తరుగుచున్నది, దురాశ చుట్టుకొన్నది. కర్మ పాశబంధ విచ్ఛేదనలగు పవిత్రమైన గోవిందుని భజింపుము.

దివ్యలీల : అట్టి సాయి ప్రేమస్వరూపుడు ఒక విగ్రహాన్ని సృష్టించి, తనతో వున్న ఒక భక్తునికి బహూకరించారు

దివ్యచికిత్స : మూడు సంవత్సరములు కడుపులో యున్న గడ్డతో బాధపడుతూ కాఫీ మీదనే కాలము గడుపుతున్న సీతమ్మకు స్వామి దివ్యచికిత్స చేసి బాగుచేసారు. ఇప్పడు సీతమ్మ, ఆమె భర్త స్వామి ఆంరంగిక భక్తులు. వారి అమ్మాయికి "చిత్ర" అని నామకరణం స్వామి చేశారు. దృఢ సంకల్పము, మానవ సేవ, దైవభక్తి వుంటే సామాన్య మానవుడైన రామసే మెక్డనాల్డు ఇంగ్లాండు దేశమునకు ప్రధానమంత్రి అయినాడు అని అన్నారు స్వామి.

6) సకలజన ప్రియుడు :

శ్రీ వై.వి.కుటుంబరావు విజయవాడలో అడ్వకేటు, ఆస్తిపరులు. వారు, వారి సతీమణి శ్రీమతి శ్యామలాంబ స్వామి సేవకు అంకితమయినారు. వారి అనుభూతి యిట్లాయున్నది. "స్వామి చేయవలసినది ఏ కర్మలేదు. పంచ భూతములు స్వామి పాదాలను ఆశ్రయించి యుంటాయి. స్వామి ఆజ్ఞను పాలిస్తూ వుంటాయి. శ్రేష్ఠ పురుషులు ఏమి చేస్తారో, యితరులు దానిన అనుకరిస్తారు. అందుచే స్వామి అంటారు "నా జీవితమే నా సందేశం" అని, భక్తులకు ఉదయ దర్శనం, తరువాత భజనలో కూర్చుంటారు. భక్తుల నుండి వుత్తరాలు తీసుకుంటారు. తరవాత ఇంటర్వ్యూలు, రోగులకు దివ్యచికిత్స, జాబులకు సమాధానాలు, కాలేజీ, యూనివర్సిటీ కమిటీ మీటింగులు, మరల సాయంకాలము దర్శనము, భజన,సనాతన సారధికి వ్యాసాలు, కాలేజీలు, స్కూళ్ళు, ఆసుపత్రుల యందు శ్రద్ధ, పర్వదినాలలో కల్చరల్ ప్రోగ్రాములు, దివ్యోపన్యాసములు, అవతార పురుషునికి విశ్రాంతి ఏది?" ఇదంతా ఎందుకు చేయాలి? స్వామి పూర్వపు అవతారములలోకృష్ణుడు. ఆయన భగవద్గీతలో ఏమి చెప్పారు?

శ్లో॥ యద్యధా చరతి శ్రేష్ఠ స్తత్త దేవే తరో జనః ।
స యత్ర మాణం కురుతి లోకస్త దమనువర్తతే ॥ (11-21)

శ్రేష్ఠ పురుషులు ఏమి ఆచరిస్తారో, సామాన్యులు అదే ఆచరిస్తారు.

శ్లో॥ న మే పార్థా స్తి కర్తవ్యం త్రిషులోకేషు కించన ।
న నవాప్త నవాప్తవ్యం వర్తయే ఏవ చ కర్మణి ॥ (11-22)

ఈ మూడు లోకాలలో, నేను చేయవలసిన కర్మ ఏమీ లేదు. మే క్ష్మనేను సర్వేశ్వరుడను, సర్వజ్ఞుడను, కానీ లోక సంగ్రహార్థం కర్మ చేయుచునే యున్నాను. అందుచే సాయి ఏ కర్మ చేసినా మనకోసమే.

7) స్తుతి ప్రియుడు

నగర సంకీర్తన భజన, అసత్యము అక్రమము మొదలగు వాటితో కలుషితమైన వాతావరణమును, ప్రతి దినము శుభ్రపరుస్తుంది. సాత్వికంగా మారుస్తుంది. నిద్రనుండి లేచిన తక్షణమే "గోవిందా, దామోదరా, శివా, శంకరా, దుర్గా, లక్ష్మి పాండురంగా, విశ్వనాథా" అని శ్రవణము చేసిన, హృదయమున మాలిన్యము చేరదు. సత్యము, ధర్మము, శాంతము, ప్రేమ యివే భావములతో దృఢముగా నిల్చును.

దివ్యభజన : బడా చిత్తచోరా బృందావన సంచారా ।
గోపాలా గోపాలా హే సాయి (మురళి) గోపాలా ॥బ॥
గోవర్ధనోద్ధార గోపాలవాలా (సాయి గోపాల బాల)
గోపీ మనోహర రాధే గోపాలా ॥బ॥

8) వేదాంతవేద్యుడు

కేనోపనిషత్తు సాయి పరమేశ్వరుని గూర్చి ఇట్లా చెప్పతోంది.

మం॥ యద్వాచా నభ్యుదితం యేనవాగభ్యుద్యతే ।
తదేవ బ్రహ్మత్వం విద్ధి నేదం యదిదముపాసతే ॥ (1-4)

తా॥ ఏది కేవలము చైతన్యపూరితమై యున్నదో అది వాక్కుచేత వర్ణింప సాధ్యము కానిది. వాక్కు మొదలగు యింద్రియములచే తెలియబడని (ప్రకాశింపని) ఏ పరబ్రహ్మ స్వరూపము చేత వాక్కు మొదలగు యింద్రియములు ప్రకాశించునో, ఆ స్వరూపమునే పరబ్రహ్మ, సాయిపరమేశ్వర స్వరూపమని తెలిసికొనవలెను. లోకులు భిన్నమైన ఉపాదులతో కూడిన యనాత్మస్వరూపమును, బ్రహ్మ స్వరూపమని యుపాసించుచున్నారు. ఆ స్వరూపము (అనాత్మ స్వరూపము) పరమాత్మ స్వరూపము కాదు. వాక్కువలెనే, మనస్సు, నేత్రములు, చెవులు, ప్రాణం కూడా అంతే. సాకారమైన, ఈశ్వరాదులు - పరమాత్మ స్వరూపము కాదు. మనస్సునందు వ్యాపించి యుండునది. ఏ జ్యోతిచేత అంతఃకరణ భేదమునే, నేరుగా దోచెడి నేత్రము మొదలగు ఇంద్రియ, వృత్తులను, లోకమును చూచుచున్నదో, ఆ చైతన్య ప్రకాశముచే, శ్రోత్రమునకు విషయమైన, శబ్దము వినబడుచున్నదో ఏ చైతన్య స్వరూపము ఘ్రాణేంద్రియము స్వవిషయము నందు ప్రవేశించుచున్నదో అదే పరబ్రహ్మ స్వరూపం.

**ఓం తత్సత్**